www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

# జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 337 | Rangareddy | Editor : Yela Purushotham | 24 Tuesday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## ప్రజావాణి ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపాలి

**జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్**

**ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 ( నగరనిజం ) : ప్రజావాణి ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (43) ఫిర్యాదులు అందాయి. ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతి పత్రాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ కనబరచాలని, వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు విని దరఖాస్తులు స్వీకరించే విధంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలిచేలా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని తెలిపారు. ఫిర్యాదులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. రెవెన్యూ శాఖ-- 22, ఇతర శాఖలు -- 21, మొత్తం 43 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను వేదించిన భర్త, అత్తకు జైలు శిక్ష

**రూ. 11000 జరిమానా విధించిన కోర్టు**

**మహిళా పోలీస్ స్టేషన్ సిఐ బి సరోజ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 నగరనిజం : భార్యను వేదించిన భర్తకు ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష 11000 రూపాయలు జరిమానా విదిస్తూ పరిగి జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. శిల్పా తీర్పు వెల్లడించినారని వికారాబాద్ జిల్లా మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ తెలిపారు.వివరాలలోకి వెళితే తేదీ 19.01.2016 రోజున మేడిపల్లి కలాన్ గ్రామం పూడూర్ మండలానికి చెందిన అర్ఫాన్ ఖటోన్ మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చి తన భర్త అగు మొయిన్ పాషా మరియు అతని తల్లి అగు రహీమ బేగం ఇద్దరు కలిసి తనను అదనపు వరకట్నం కోసం తనను మానసికముగా శారీరకముగా వేదించి కొట్టి ఇంట్లో నుండి, వెల్లగొట్టినారని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ ఎం . రేణుకా రెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసును నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ను ఫైల్ చేసి పరిగి కోర్ట్ నందు సమర్పించగా, పరిగి మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వపరాలు పరిశీలించిన పిదప నేరస్తుల ఇద్దరికీ ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష రూ. 11000 రూపాయలు జరిమానా విదిస్తూ సోమవారం నాడు తీర్పు వెల్లడించినారు. ఇట్టి కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సమీన బేగం వ్యవహరించారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎం . రేణుకా రెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కేసు నమోదు చేసి సాక్షులను విచారించి నేరస్తులను అరెస్టు చేసి చార్జ్ షీట్ ను ఫైల్ చేయడం జరిగింది. నేరస్తునికి శిక్ష పడేవిధముగా పని చేసిన కోర్ట్ డ్యూటి కానిస్టేబుల్ జి. నరేంధర్ రెడ్డి లను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ అబినంధించినారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు దిశానిర్దేశం



**కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) :పానుగల్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పానగల్ పాఠశాలలో కాంప్లెక్స్ జిహెచ్ఎం నాగలీల అధ్యక్షన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈకాంప్లెక్స్ సమావేశానికి ఎం ఈ ఓ ఆనంద్ సందర్శించి కాంప్లెక్స్ సమావేశంను ఉద్దేశించి ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు చేశారు. అదేవిధంగా జిల్లా పర్యవేక్షణ బృందం సభ్యులు శ్రీనివాసులు, మన్యం నాయక్ నాగరాజు, తిరుపతయ్య సందర్శించి పాఠశాలల సందర్శనలో భాగంగా పరిశీలించే ముఖ్య అంశాల గురించి ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఆర్పీలు వెంకటేష్ ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా పాఠశాలల వారీగా బేస్ లైన్, మిడ్ లైన్ టెస్ట్ సమీక్ష, ఎఫ్ ఎల్ ఎస్ సంసిద్ధత తదితర అకాడమిక్ పరమైన అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సిఆర్పిలు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**

## విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి : డీఈఓ రమేష్ కుమార్








నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 23 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుని తమ చుట్టూ జరుగుతున్న విషయాలను పరిశోధనా దృష్టితో పరిశీలించాల్సిన అవసరం ఉందని డీఈఓ, రమేష్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం నాగర్కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ...... మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్‌ను వినోదానికి మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునే సాధనంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఖాన్ అకాడమీ గూగుల్ , యు ట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవచ్చని చెప్పారు.జిల్లా స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థులను డీఈఓ మెమెంటోలు మరియు నగదు బహుమతులతో సత్కరించారు. జడ్పిహెచ్ఎస్ శిరిసవాడకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దీక్షిత మొదటి స్థానం సాధించగా, అదే పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ రెండవ స్థానం పొందారు. జెడ్పిహెచ్ఎస్ బల్మూరు పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కిరణ్ సాగర్ మూడవ స్థానం సాధించారు.విద్యార్థులకు జ్ఞాపికలను వాసవి క్లబ్, వనిత క్లబ్ నాగర్‌కర్నూల్ అధ్యక్షులు శంభో శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. భాస్కర్ రెడ్డి, ఎఫ్‌పిఎస్‌టిడి జిల్లా అధ్యక్షులు ఎం. నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీటీయు సమీప డంప్ యార్డ్‌ను తక్షణం తరలించాలి

**నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కి జర్నలిజం విద్యార్థుల వినతిపత్రం సమర్పణ.**



కూకట్పల్లి ఫిబ్రవరి 23:(నగర నిజం ప్రతినిధి) :సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త డంప్ యార్డ్‌ను తక్షణమే అనుకూల ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేస్తూ జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతినిధుల బృందం ఈ రోజు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో టి.లక్ష్మణ్ గౌడ్ ప్రధానంగా పాల్గొని విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతంలో డంప్ యార్డ్ కారణంగా తీవ్ర దుర్వాసన, వాయు కాలుష్యం,దోమలు, వ్యాధికారక పరిస్థితులు నెలకొంటున్నాయని, విద్యార్థుల ఆరోగ్యానికి శాంతమైన విద్యావాతావరణానికి ఇది ముప్పుగా మారిందని తెలిపారు.విశ్వవిద్యాలయం సమీపంలో చెత్త నిల్వ చేయడం పర్యావరణ ప్రజారోగ్య ప్రమాణాలకు విరుద్ధమని, సమస్యను తక్షణమే పరిష్కరించడం మున్సిపల్ అధికారుల బాధ్యత అని. డంప్ యార్డ్‌ను విద్యార్థులు, అధ్యాపకులు, ప్రాంత వాసుల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా, పర్యావరణ ప్రమాణాలకు అనుగుణమైన ప్రాంతానికి తరలించాలని విఘ్నప్తి ని అందచేశారు.విద్యార్థుల ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌కి కింద సూచనలను సమర్పించారు.ప్రతి కేంద్రంలో క్రమపద్ధతిగా శుభ్రత మరియు సీసీటీవీ పర్యవేక్షణ నిర్వహించాలి.తాత్కాలికంగా దుర్వాసన నివారణ చర్యలు చేపట్టాలి. శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించి డంప్ యార్డ్‌ను తరలించాలి.ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ, సమస్యపై సమయానుకూలంగా స్పందించాలనీ విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమములో రామకృష్ణారెడ్డి,యం.పి కేశవమూర్తి,ఏఐఎస్ఓ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జి.రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బీజేపీ యువ నాయకుడు బంగారు శశి కుమార్ డిమాండ్



ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 (నగర నిజం): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ ఆలయంలో చోటుచేసుకున్న ఘటనలో బీసీ వర్గానికి చెందిన ఓ చిన్నారి మృతి చెందడం తీవ్ర విషాదకరమని, ఈ ఘటనకు కారణమైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని "బీజేపీ యువ నాయకుడు బంగారు శశి కుమార్" డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చిన్నారి మరణం సమాజాన్ని కలచివేసే ఘటనగా పేర్కొన్నారు. అగ్రకుల దురహంకారం కారణంగానే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని ఆరోపిస్తూ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని ఆయన అధికారులను కోరారు. బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. సామాజిక సమానత్వం, మానవ విలువలు కాపాడాల్సిన ఈ కాలంలో ఇంకా వివక్షతతో కూడిన ఘటనలు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ వర్గానికి చెందిన చిన్నారి మృతి చెందడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ ఘటన సమాజంలో ఆందోళనకు గురిచేసిందని, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రజకులపై దాడి చేసిన నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

**14.బిసి సంఘాల డిమాండ్**



హైద్రాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్) నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలోపడికి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.సోమవారం బిసి భవన్ లో నగర్ కాకర్నూల్ సంఘటనపై 14 కుల సంఘాలు సమావేశమైనాయి. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశమ్ లో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూకుటుంబ సభ్యులు దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాళ్ళపై పడి దండం పెట్టిన శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, సతీష్ రెడ్డి కాళ్లపై మొక్కిన కొట్టొద్దని ప్రాధేయపడ్డ కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందారులు, బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారు. పసిపాప కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్లిపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని అన్నారు.ఇంత జరుగుతున్న పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని అగ్రకులాల పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలకడం సరైనది కాదన్నారు. పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు పోరాటంకొనసాగుతుందనిరాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ అవమానకర దౌర్జన్య కొండపై బి.సి సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.నెలలు నిండిన పసిబిడ్డని నిర్దక్యంగా దురఅహంకారంతో హత్య చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరి హహరమ్ చెల్లించాలని డిమాండ్ చేశారు.నిఖిల్.పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ర్యాగ అరుణ్ కుమార్,నీలం వెంకటెష్,జిల్లపల్లి అంజి,.అనంతయ్య, జ.రాజేందర్, పర్లగోర్ల మోడీ రాందేవ్, తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి బోరెల్లి సురేష్ బిఎఫ్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు



నాగర్ కర్నూలు జిల్లా ఫిబ్రవరి 23 ( నగరనిజం ప్రతినిది ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన అగ్రకులస్తుల దాడిలో మరణించిన చిన్నారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని దాడి చేసిన వ్యక్తులను వెంటనే రిమాండ్ చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ మండలం, కుమ్మెర గ్రామంలో సభ్య సమాజం తల దించుకునే సంఘటన జరిగింది. డిమాండ్ చేశారు. నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలి. బాధిత కుటుంబానికి ప్రత్యేక నష్ట పరిహారం ఇవ్వాలి. నిందితులపై పెట్టిన కేసు వివరాలు, తీసుకునే చర్యలు అన్ని ప్రెస్ మీట్ లో పోలీస్ అధికారులు అధికారికంగా ప్రజలకు తెలియపర్చాలి. కుమ్మెర ఆలయాన్ని ఎండోమెంట్ (దేవాదాయ) శాఖలో కలపాలి.జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ, నాగర్ కర్నూల్ ఎంపీ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి, ఆ బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు అయినా ఇంకా, ప్రత్యేక రాష్ట్రం సాదించుకున్నాక అంచుకున్నాక ప్రతి జిల్లాలో మూడు విభాగాల కలెక్టర్లు, ఎస్పి లతో పరిపాలన కొనసాగుతుంది. ధనిక రాష్ట్రం కోసం నిధులకు కొరథలేదు మరి లోపం ఎక్కడ ఉన్నది, ఇలాంటి ఘటనలు జరగడానికి మూలాల ఏమిటి పూర్తి స్థాయిలో దర్యాపు చేయాలి.అదేవిధంగా ఆధునిక సమాజంలో అన్ని ప్రముఖ దేవాలయాలలో అనగా తిరుపతి, యాదగిరిగుట్ట అయ్యప్ప స్వామి కేరళ , శ్రీశైలం మల్లన్న స్వామి దగ్గర లేని కులం ,చిన్న కులం వారు, పెద్దకులం వారు అనే భావన పల్లెలలో, ప్రత్యేకంగా అక్షరాస్యత తక్కువగా ఉన్న జిల్లాలో జరుగుతున్నాయి. ఈ సమస్యలు రాకుండా చూడాలంటే ప్రభుత్వాలు ఏదైతే ప్రతి గ్రామంలో మండల ఎం ఆర్ ఓ, ఎంపీడీఓ సమక్షంలో అన్ని సామాజిక వర్గాల ప్రజల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవం ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నపుడు ఇంకా పెరగటానికి ఇలాంటి సమస్యలు ఎందుకు పునరావృతం అవుతున్నాయని ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు.

# కుమ్మెర గ్రామం ఘటనకు నైతిక బాధ్యత వహించి సీఎం రాజీనామా చేయాలి



హైద్రాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్):నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీలకు చెందిన రజక (చాకలి) కుటుంబాన్ని వేధించి అభం శుభం తెలియని శిశువును చంపివేసి, అత్యంత నీచానికి పాల్పడ్డ దురంహంకార 'రెడ్లను' వెంటనే ఎన్ కౌంటర్ చేయాలని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' కన్వీనర్ భారత్ సుదర్శన్ డిమాండ్ చేసారు.ఈ భూమ్మీద బతకడానికి వాళ్లకి ఎలాంటి అర్హత లేదని,ముఖ్యమంత్రి జిల్లాలోనే ఈ ఘటన జరగడం ఘోరమని, నైతిక బాధ్యత వహిస్తూ ఆయన వెంటనే రాజీనామా చేసి,దోషులకు కఠిన శిక్ష పడేలా చేయాలని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' కోరింది.దురంహంకార 'రెడ్ల' ఇండ్లల్లో గానీ, వారి దగ్గర గానీ.. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు పనిచేయవద్దని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' సూచించింది.

# పసి కందును కొట్టి చంపిన పెత్తం దారులను కఠి నంగా శిక్షించాలి

**పిఓడబ్లు జాతీయ అధ్యక్షురాలుసంపంగి పద్మక్కప్రధాన కార్యదర్శి వెలుగు వనిత డిమాండ్**



హైదరాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్):నగర కర్నూలు జిల్లా కుమ్మర మల్లన్న జాతరలో దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబం పై దాడి చేసి, రెండేళ్ల పసికందును కళ్ళతో తన్ని నేలకేసి కొట్టి హత్య చేసిన అగ్రకుల పెంతందరాలను కఠినంగా శిక్షించాలని పి.ఓ.డబ్ల్యూ విముక్తి జాతీయ కార్యదర్శి వెలుగు వనిత ప్రసిడెంట్ సంపంగి పద్మక్క ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వ న్నీ డిమాండ్ చేశారు,బాధిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు,జాతరలో దైవ దర్శనం కోసం వెళ్తున్న కారణంతో బాలికతో పాటు వేళ కూశీడా చేసిన అగ్రకుల పెంతందరాలు,కులం పేరుతో దూషిస్తూ రజక కుటుంబం దైవ దర్శనం జీర్ణించుకోలేని అగ్రవర్ణాల కుల దురహంకారంతో రెండేళ్ల పాపా అని చూడ కుండా కళ్ళతో తన్ని,బండకేసి కొట్టి చంపడం సభ్య సమాజం తలా దించుకునేలా ఉందన్నారు ,బాధిత కుటుంబాశీ పైనే పోలీస్ కేసు పెట్టడం దారుణం ,వేలాది మంది ప్రజల ముందే గణేష్ అనే వ్యక్తిని గదిలో బంధించి చిత్ర హింసలకు గురి చెయ్యడం పోలీసులు నిర్లక్ష్యం రాష్ట్ర శీ లో కింది కులాల పై హత్యలు,దాడులు,హత్యాచారాలు పెరిగి పోయాయని పేర్కొన్నారు ,వీటిని రాష్ట్ర ప్రభుత్వం అదుపు చేయక పోతే ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

# గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ అధికారుల నిర్లక్షం..రైతుల కంఠ ఘోష..

**సామాజిక విశ్లేషకులు సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ గౌడ్.**



హైద్రాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్): దక్షణ భారత దేశం లో అతి పెద్ద దైనా గడ్డి అన్నారం పండ్ల మార్కెట్,, సుమారుగా 199 ఎకరాల విస్తీరణంలో దీని గత ప్రభుత్వం నిర్మించింది. ఇదే మార్కెట్ ను కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపుగా 200కోట్ల రూపాయల వ్యయం తో తాత్కాలిక షెడ్లు వేసి నిర్మించారు. వేసిన మూడు నెలలకే గాలి దూ మరం తో లేచి పోయింది. అదే మార్కెట్ ఇప్పుడు బాటసింగారం లో నాటి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ప్రముఖ పాత్ర పోషించిన మాజీ మంత్రి కే టి అర్ కన్ను సైగలో నడిచింది. దాదాపు గా 60 ఎకరాల ప్రభుత్వ భూమి నీ హెచ్ ఎండి స్వాధీనం చేసుకొని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించింది. ఇప్పుడు పండ్ల మార్కెట్ నెలకు 66లక్షలు రూపాయలు సదరు ప్రైవేట్ సంస్థకు అద్దె కింద చెల్లిస్తుంది.లిజు దక్కించుకున్న సంస్థ మాజీ మంత్రి, ప్రస్తుత సిరిసిల శాసన సభ్యులు కే టీ అర్ కు బింగాలా మహేష్ కోమటి అత్యంత సన్నిహితులు కావడం విశేషం. సదరు సంస్థ (ఎవీణూ) హైద్రాబాద్, మెట్రో డెవలప్మెంట్ సంస్థ ఒప్పందం ప్రకారం మార్కెట్ లో సుపర్ స్పెషా లిటీ ఆసుపత్రి, సబ్సిడీ మీద భోజన లు, ఇతర రాష్ట్రాల రైతుల నుండీ వచ్చిన రైతులకు రెస్ట్ రూంలు, మరుగు దొడ్లు, స్నానపు గదులు, మోడరన్ టైపు లో నిర్మించాలనే నిబంధన లో ఉంది. కానీ అక్కడ ఇవేమి కానిపించావు. అంత మైదానం ప్రాంతం, చెత్త చెదారం, సూదురా ప్రాంతాల నుండీ వచ్చే రైతులు, ఎక్కడ నీడ కానిపిస్తే అక్కడే సేద తీర్చుకుంటున్నారు. కానీసం ఈ ప్రభుత్వమైనా ఈ మార్కెట్ మీద దృష్టి పెట్టి రైతులకు మెరుగైనా వసతులు కాల్పించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్కెఎఫ్ నకిలీ బేరింగ్స్ స్వాధీనం




హైదరాబాదు, 23, ఫిబ్రవరి (నగర నిజం) :వినియోగదారులను మోసం చేస్తూ ఎస్ కె ఎఫ్ బేరింగ్స్ పేరుతో నకిలీ ఉత్పత్తులు విక్రయిస్తున్న వ్యాపారులపై ఎస్ కె ఎఫ్ బేరింగ్స్ సంస్థ ఫిర్యాదు మేరకు హైదరాబాదు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులు సికింద్రాబాద్ పరిధిలోని రాణిగంజ్ ప్రాంతంలో చేపట్టారు.నగరంలో నకిలీ సరుకుల చలామణిని అరికట్టడం, వినియోగదారుల విశ్వాసాన్ని కాపాడడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. రాణిగంజ్ ప్రాంతంలోని ఎస్ వీ టూల్ అండ్ బేరింగ్, గంజి కాంప్లెక్స్లోని బేరింగ్ ఇంటర్నేషనల్, సికింద్రాబాద్లోని ఏ టు జెడ్ మషినరీ స్టోర్ అనే మూడు దుకాణాలపై దాడులు నిర్వహించారు. మహంకాళి పోలీస్ స్టేషన్ అధికారులు ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు.దాడుల సమయంలో సుమారు 1987 నకిలీ బేరింగ్స్ ముక్కలు, దాదాపు 2780 అవుటర్ బాక్స్ షీట్లు స్వాధీనం చేసుకున్నారు. అసలైన ఎస్ కె ఎఫ్ బేరింగ్స్గా చూపిస్తూ నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ఈ కేసులో సంబంధిత వ్యక్తులపై ప్రాథమిక సమాచార నివేదిక నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నాణ్యతపై అనుమానాలు, నకిలీ ఉత్పత్తులపై వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించామని, ఇలాంటి అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# అవుట్డోర్ ప్రకటన విధానంపై హోర్డింగ్ యజమానుల అభ్యంతరాలు వినాలి

**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్, 23, ఫిబ్రవరి (నగర నిజం) :ప్రతిపాదిత నూతన అవుట్డోర్ ప్రకటన విధానంపై సంబంధిత వర్గాల అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతే తుది నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. డబ్ల్యూపీ నం. 5442 ఆఫ్ 2026 కేసులో ఈనెల 20న ఇచ్చిన ఆదేశాల్లో భాగంగా హోర్డింగ్ యజమానులకు వాదనలు వినిపించే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తరఫున న్యాయవాదులు వి. రూపేష్ కుమార్ రెడ్డి, జి. సాయికృష్ణ వాదనలు వినిపించారు. హోర్డింగ్ యజమానులు సమర్పించిన ప్రతినిధిత్వాలను పరిగణనలోకి తీసుకుని విధానాన్ని ఖరారు చేయాలని న్యాయస్థానం రిట్ పిటిషన్ను పరిష్కరించింది.ఇంతకుముందు 20-04-2020న జారీ చేసిన జి.ఓ. ఎంఎస్ నం. 68 అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 2,600కు పైగా రూఫ్టాప్ హోర్డింగ్స్, యూనిపోల్స్ తొలగించబడ్డాయి. దీని ఫలితంగా సుమారు 209 చిన్న, మధ్యతరహా సంస్థలు మూతపడినట్లు అసోసియేషన్ తెలిపింది. ప్రింటర్లు, ఫ్యాబ్రికేటర్లు, భవన యజమానులు సహా దాదాపు లక్షమంది అనుబంధ కార్మికుల జీవనోపాధిపై ప్రభావం పడినట్లు పేర్కొంది. కొద్ది పెద్ద సంస్థలకు మాత్రమే సడలింపులు లభించాయని, అనేక చిన్న ఏజెన్సీలు సమీప మున్సిపాలిటీలకు మారాల్సి వచ్చిందని వివరించింది. ఆ ప్రాంతాలు కూడా ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి విలీనం కావడంతో మళ్లీ పరిమితులు అమలవుతున్నాయని తెలిపింది.పూర్వంలో జేఎన్టీయూ సూచించిన మార్గదర్శకాల మేరకు కఠిన భద్రతా ప్రమాణాల కింద రూఫ్టాప్ హోర్డింగ్స్కు అనుమతులు ఇవ్వాలని అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో నిర్మాణ స్థిరత్వ ధృవీకరణ, గాలివేగ భారం ప్రమాణాలు, నిర్దిష్ట కాల వ్యవధిలో తనిఖీలు, బీమా రక్షణ వంటి అంశాలు ఉండాలని సూచించింది. ఈ మేరకు సాంకేతిక నివేదికలు, ఇంజినీరింగ్ రూపకల్పనలు పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ ప్రకటనల విభాగానికి సమర్పించినట్లు తెలిపింది.హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అసోసియేషన్ సమర్పించిన అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోరాదని, సముచిత కారణాలతో కూడిన ఉత్తర్వులు జారీ చేయాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

# పేద వధువు వివాహానికి వెస్సో సాయం




హైదరాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజంన్యూస్ );నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నివాసి, చి.ల.సౌ. పాలకి నవ్య (24) ఒక పేద కుటుంబానికి చెందిన యువతి. ఆమె తండ్రి లక్ష్మీనారాయణ చారి వృత్తి రీత్యా రోజువారీ కూలీ పొందే కార్పెంటర్. తల్లి గృహిణి. నవ్య అన్న ఐటీఐ పూర్తి చేసినప్పటికీ, స్థిరమైన ఉద్యోగం లేక రోజువారీ కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ కుటుంబం ప్రస్తుతం నెలకు ?2,000 అద్దెతో ఆస్బెస్టాస్ షెడ్ ఇంటిలో నివసిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అద్దె కూడా సకాలంలో చెల్లించలేక, తరచూ ఇల్లు ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారు.అదృష్టవశాత్తు, చి. నవ్య వివాహం అదే జిల్లాకు చెందిన వరుడితో, ఎటువంటి కట్నం లేకుండా నిశ్చయ మయింది. వివాహానికి కావలసిన ప్రాథమిక ఖర్చులు కూడా భరించే స్థోమత ఈ కుటుంబానికి లేదు. స్థానిక నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ గురించి తెలుసుకున్న వధువు తండ్రి వివాహ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించమని కోరగా, స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల మద్దతుతో వధువు సోదరుడు సాయికిరణ్ కు 44,700 రూపాయలు అందజేశారు.

నగరనిజం

24 మంగళవారం,ఫిబ్రవరి,2026

# వలిగొండలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఉద్యమకారుల ఫోరం క్షీరాభిషేకం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం - సబ్ కమిటీ ఏర్పాటు హర్షణీయం: కుంభ వెంకట్ పాపిరెడ్డి**



వలిగొండ ఫిబ్రవరి 23( నగర నిజం ) :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి క్షీరాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం సబ్ కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ సలహాదారులు చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ధర్నా

**పార్టీల పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేస్తారా..?**
**అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి**
**టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కేపి**
**జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరైన జర్నలిస్టులు**
**డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు**
**జీవో సవరణ అయ్యేంతవరకు జిల్లా అక్రిడియేషన్ కమిటీ వేయొద్దని డిపిఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ**
**జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన సిపిఐ నేత పానుగంటి పర్వతాలు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 నగరనిజం :రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పంచాయతీలకు జర్నలిస్టులను బలి చేయొద్దు.. అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియను నిరంతరం చేపట్టాలి.గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు..? ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును తొలగిస్తే ఇక వారికి ప్రయోజనం ఏముంటుందని? ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అర్హత లేని వారికి కార్డులు ఇవ్వమంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న వారిని సైతం పక్కన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారని, తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి అర్హత ఉన్నవారికి అందజేయాలని కోరారు. లేదంటే ఊరుకునేది లేదని ఆందోళన మరింత పెద్దది అవుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉన్న ప్రచండ యుద్ధాన్ని జర్నలిస్టులపై ప్రయోగించోదని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జీవోలు సవరించాలని లేదా రద్దు చేయాలని పాత విధానం ప్రకారమే అక్రీడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా నాయకులతోపాటు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా అక్రిడియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటుకు ముందే ప్రభుత్వ నిబంధనలు సవరణ జరగాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనుగంటి పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేస్తూ అక్రిడేషన్ కార్డులను వెంటనే రాతగల జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

**భారీగా తరలిన జర్నలిస్టులు..**

అక్రేడియేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్ నగర్ మంచి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్ట్ కేపీ, టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాలలో ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. షాద్ నగర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, జగన్, రవితేజ, రాకేష్, దర్శనం శంకర్, జగన్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ వినాయక దేవాలయంలో సామూహిక ఉచిత బ్రాహ్మణ ఉపనయనం



బాసర ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్);బాసర క్షేత్ర స్థిత శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము మరియు శైవ మహాపీఠం జంట నగర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ దీనదయాళ్ నగర్ లోని విజయ వినాయక దేవాలయంలో సామూహిక ఉచిత బ్రాహ్మణ ఉపనయన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగినవి. శ్రీ శారదాంబ వేద విద్యాలయం మరియు శ్రీ వేంకటేశ్వర విద్యారణ్య వేద విద్యాలయం ఘన పాటులు వచ్చి ఉపనయనము చేసుకున్న బ్రాహ్మణ వటువులను వేద స్వస్తి తో ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో జాతీయ అంతర్జాతీయ వాస్తు శాస్త్రజ్ఞులు మరియు శైవ మహాపీఠం అధ్యక్షులు ఎం. ఎం. వి .రావు కి ఉత్తమ ఆధ్యాత్మిక సామాజిక సేవా పురస్కారాన్ని శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల సంధ్యా అంబికానాధ శర్మ లు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కోటేశ్వర ప్రసాద్,ములుగు మల్లికార్జున ,తాటికొండ నాగ మల్లికార్జున వీర భద్ర ప్రసాద్, యువటూరి అభిషేక్, మంచళ్ళ శ్రీనివాస్ రావు, బాలసుబ్రమణ్యం గణేష్,జగర్లపూడిశ్రీనివాసరావు, అన సింగరాజు అరగోపాలరావు ,కుందర్తి సత్య ప్రభు, ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో యాదగిరీశుడు భక్తుఇలకు దర్శనం



యదాద్రి భువనగిరి ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్ );యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణే ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 నగర నిజం: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 25 నుండి ఇంటర్ పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. ఈ పరీక్షలకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 25 నుండి,ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 26 నుండి ఇంటర్ పబ్లిక్ థియరీ ఎగ్జామ్స్ తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కాగా ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 6708 మంది , ఒకేషనల్ విద్యార్థులు 1686 మంది ఇంటర్ ద్వితీయ జనరల్ విద్యార్థులు 6549, ఒకేషనల్ విద్యార్థులు 1457 మంది. ఈ పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 8394 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్, ఒకేషనల్ కోర్సులలో మొత్తం 8006 మంది, హాజరుకానున్నారని అన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా 28 థియరీ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అయితే వీటిలో తొమ్మిది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పదకొండు,ప్రభుత్వ రంగ జూనియర్ కళాశాలల్లో ఆరు ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పదకొండు పరీక్ష కేంద్రాలను పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని,ఇంటర్ థియరీ పరీక్షలను తెలంగాణ ఇంటర్ బోర్డ్ నియమ, నిబంధనల ప్రకారం పకడ్బందీ గా నిర్వహిస్తామని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో తాగు నీటి సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పించామన్నారు.విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు . పరీక్షల నిర్వహణలో అందరూ అప్రమత్తం గా ఉండాలన్నారు.విద్యార్థులు ఉదయం 8 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకునేలా విద్యార్థుల తల్లి దండ్రులు సహకరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరీక్ష సమయం లో బస్సులను ఏర్పాటు చేస్తుందని అన్నారు.విద్యార్థులను ఉదయం 9.05 నిముషాల వరకు పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తామని అన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం ఇన్విజిలేటర్లను కూడా నియమించినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కంప్యూటర్,ఇంటర్నెట్ సౌకర్యం . ప్రతి గదిలో సి సి కెమెరాలు ఉన్న కళాశాలలనే పరీక్ష కేంద్రం గా ఎంపిక చేశామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లోని సి సి కెమెరా లను తెలంగాణ ఇంటర్ బోర్డు కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయడం జరిగిందని అన్నారు.

# ఫర్టిలైజర్ యాప్ రద్దు చేయాలి - పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేపట్టాలి : సిపిఎం డిమాండ్




వలిగొండ ఫిబ్రవరి23( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంప్రభుత్వం అమలు చేస్తున్న ఫర్టిలైజర్ యాప్ కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ యాప్‌ను వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే సింగిల్ విండో కేంద్రాలు మరియు ప్రభుత్వ లైసెన్స్ కలిగిన దుకాణాల ద్వారా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) (సిపిఎం) వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయాలనే నిర్ణయం అనాలోచితమని విమర్శించారు. యాప్ వినియోగంలో అనుభవం లేని నిరక్షరాస్య రైతులు యూరియాను పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు, ఈ యాప్‌ను ఆసరాగా చేసుకుని కొంతమంది మధ్య దళారీలు పెద్ద భూస్వాములకు ప్రాధాన్యతనిస్తూ, ఎక్కువ మొత్తంలో ఎరువులు కొనుగోలు చేసే వారికి యూరియాను అందిస్తున్నారని ఆరోపించారు. దీంతో పేద, చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పొట్టదశకు చేరువైన పంటలకు యూరియా అత్యవసరంగా అవసరమైందని, సరైన సమయంలో అందకపోవడంతో రైతులు ఎరువు దుకాణాల వద్ద పడికాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని పాత విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి అధ్యక్షత వహించగా, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కవిడే సురేష్, దుబ్బ లింగం, బూడిద మనమ్మ, మంగ బాలయ్య, చెరుకు జంగయ్య, కొండూరు సత్తయ్య, బొక్క వెంకటరెడ్డి, శీలం ఇందిర, కందగట్ల సాయి రెడ్డి, తుమ్మల నరసింహారెడ్డి, ఈర్ల రమేష్, మంగ నరసింహ, చెరుకు స్వామి, మారబోయిన ముత్యాలు, దయ్యాల సత్తయ్య, గంగాపురం వెంకటేశం, ఎడవెల్లి రాములు, నరసింహ, సత్తయ్య, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ రద్దు చేసి.. గతంలా ఆఫ్‌లైన్‌లోనే రైతులకు సరఫరా చేయాలి - బిఆర్ఎస్ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం డిమాండ్



వలిగొండ ఫిబ్రవరి23( నగరనిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం మీడియాతో మాట్లాడుతూ రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న విధంగానే ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు లేదా రైతు మిత్ర సంఘాల ద్వారా యూరియాను నేరుగా ఆఫ్‌లైన్ పద్ధతిలో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ కారణంగా రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం, ఇంటర్నెట్ సమస్యలు, ఆధార్ నెంబర్‌కు మొబైల్ నెంబర్ లింక్ కాకపోవడం, పాస్‌బుక్ వివరాలను యాప్‌లో నమోదు చేయడంలో ఇబ్బందులు వంటి కారణాలతో రైతులు యూరియా సమయానికి పొందలేకపోతున్నారని తెలిపారు. వరి నాట్లు వేసి రెండు నెలలు గడిచినా యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల పంటలకు నష్టం జరుగుతుందని, ఈ యాప్ విధానం వలన ఎగుమతి కంపెనీలు మరియు వ్యాపార వర్గాలకే లాభం చేకూరుతోందని విమర్శించారు. రైతులకు యూరియా సరఫరా విషయంలో ఆన్లైన్ విధానాన్ని నిలిపివేసి, ఆఫ్‌లైన్ పద్ధతిలోనే అందించాలంటూ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 106 ఫిర్యాదులు**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 నగర నిజం: వికారాబాద్ జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు అట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచ కుండా ప్రజ ల సమస్యలను సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ హాల్‌టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు



**బిఆర్ఎస్వి నేత అశ్వంత్ కుమార్ హెచ్చరిక**

కూకట్పల్లి ఫిబ్రవరి 23,(నగర నిజం ప్రతినిధి)
ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అనే సమాచారం మేరకు సోమవారం బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ స్థానిక బి ఆర్ ఎస్ వి నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసారు. హాల్ టికెట్స్ ఇవ్వని పలు విద్యార్థులకు దగ్గరుండి హాల్ టికెట్లు ఇవ్వాలని సంస్థ యాజమాన్యాన్ని విజ్ఞప్తి మేరకు ఇప్పించారు.ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని యజమాన్యాలకు డిమాండ్ చేశారు.ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకుసహకరించాలని, లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలకు హెచ్చరించారు.

# భూసాని ఎల్లారెడ్డి సంవత్సరికం సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక నాయకులు



ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 (నగర నిజం):మాధవ్ నగర్‌లో భూసాని ఎల్లారెడ్డి సంవత్సరికం సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లిన స్థానిక నాయకులు, "మాధవ్ నగర్ ప్రెసిడెంట్ గోపాల్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్" మరియు మిత్ర బృందం కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సేవలను స్మరించుకున్నారు. "కంటికి కనిపించని దూరంలో ఉన్నా, హృదయానికి దగ్గరగా ఉన్న దైవం మీరు. మిమ్మల్ని ఎప్పటికీ మరువలేము" అంటూ భావోద్వేగంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, స్థానికులు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మిత్రులు, కుటుంబ సభ్యులు కుమారుడు సాకేత్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి బలం... ప్రజలకు నేస్తం

**ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం**

**జిల్లా రాజకీయాల వైపు వేగంగా దూసుకెళ్తున్న బయ్యని శ్రీనివాస్ రెడ్డి అడుగులు**




నగర నిజం తాండూర్ పత్తినిది ఫిబ్రవరి 23 :జిల్లా రాజకీయాల వైపు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వేగంగా అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి బలంగా... ప్రజలందరికీ నేస్తంగా ఉన్న బీఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మెన్ కోసం గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. సాదారణ స్థాయి నుంచి అసాదారణ వ్యక్తిగా మారిన బీఎస్ఆర్ అటు వ్యాపారం, ఇటు రాజకీయ రంగంలో జెట్ స్పీడుగా దూసుకెళ్తున్నారు. ఎక్కడా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగుతున్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకునిగా మారారు. తాండూరు అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ కండువా కప్పుకున్న శ్రీనివాస్ రెడ్డి తన అన్న బుయ్యని మనోహర్ రెడ్డి కోసం తన పదవిని త్యాగం చేసి అన్నీ తానై అన్నకు అండగా ఉండి భారీ మెజార్టీతో బయ్యని మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు. దీంతో రాజకీయాల్లో కీలకమైన వ్యక్తిగా కొద్ది కాలంలోనే మంచి పేరు తెచ్చుకున్నారు. స్థానికంగా ఉంటూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి తాండూరు నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఒక వ్యక్తిగా కాదు శక్తిగా పనిచేసి తాండూరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేయడంలో ముందున్నారు. కుడి చేతికి ఆపరేషన్ అయినా తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా 36 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు.కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు వెన్నుదన్నుగా ఉండి వారి విజయానికి బాసటగా నిలిచారు. ప్రత్యర్థుల కుట్రలను పసిగట్టి అందుకు అనుగుణంగా ప్రత్యేక స్కెచ్ వేసి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లను ఏకగ్రీవం చేశారు. ఓడుతారు అన్నచోటే గెలుపును చూపించి బీఎస్ఆర్ తనదైన ముద్రను వేసుకున్నారు. దీంతో తాండూర్ తో పాటు జిల్లా వ్యాప్తంగా బయ్యని శ్రీనివాస్ రెడ్డి రాజకీయ చతురత చర్చనీయాంశమైంది.

**జిల్లాపరిషత్ చైర్మన్ కోసం ఎదురు చూపులు...**

అసెంబ్లీ ఎన్నికల్లో అన్న మనోహర్ రెడ్డి కోసం ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి నేడు జిల్లా రాజకీయాలవైపు అడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు తగ్గట్లు క్షేత్రస్థాయిలో రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.జిల్లా పరిషత్ ఎన్నికల్లో మార్పులుచోటు చేసుకోనుండడంతో జెడ్పీ చైర్మన్ జనరల్ సీటు వస్తుందన్న నమ్మకంతో పోరుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డితో బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి సన్నిహిత సంబంధం ఉండడంతో ఆయన మార్గం సులభంఅయినట్లు తెలుస్తుంది. అందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు సైతం బిఎస్ఆర్ కు మొదటి ప్రాధాన్యత తెలిపినట్లు తెలిసింది. ఒకవేళ జిల్లా పరిషత్ చైర్మన్ పదవిబీఎస్ ఆర్ కు దక్కకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు లేదా పరిగి నియోజకవర్గం నుంచి బరిలో నిలిచేందుకు సైతం సిద్ధమవుతున్నట్లు తన వర్గీయులు చర్చించు కుంటున్నారు.దీంతో కాంగ్రెస్ అధిష్టానం త్వరలో జరిగే జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తుందా..? లేదా ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు చాన్స్ ఇస్తుందా..? అని తాండూరు, పరిగి నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.

**సేవే లక్ష్యంగా...**

సామాన్య కుటుంబం నుంచి వచ్చిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభంలో వ్యవసాయం, ఫర్టిలైజర్ దుకాణం, రైస్ మిల్ తో పాటు నేడు ఆర్బీఓఎల్ సీఈఓగా ఉంటూ పెద్ద వ్యాపార వేత్తగా పేరుగాంచి ఎంతో మంది అబాగ్యులకు అండగా నిలుస్తున్నారు. ఎక్కడా ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయం అందిస్తున్నారు. నిరుపేదలకు అనారోగ్యంకు ఆర్థిక సాయంతో పాటు పేద పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు తోడ్పాటును అందిస్తున్నారు. ముఖ్యంగా ఆర్బీఓఎల్ నుంచి దేశ రక్షణ దళానికి విరాళాలు అందిస్తున్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

# కులవివక్షతో పసిపాప మరణానికి కారకులైన నిందితులను కఠిన శిక్ష విధించాలి

## డిబిఎస్ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ డిమాండ్



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 23 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) దలిత బహుజన స్టూడెంట్ అసోసియేషన్ (డి.బి.ఎస్.ఏ) ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డి.బి.ఎస్.ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ చాకలి దంపతులు దర్శనం కోసం ఆలయంలో ప్రవేశిస్తుండగా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తుల దాడికి రెండు నెలల పసిపాప బలైందని ఆయన అన్నారు. పసిపాప పైన కులం పేరుతో దాడి చేయడం అమానుషమని, ఇది సమాజానికి మచ్చ అని పేర్కొన్నారు. ఈరోజుల్లో కూడా కులం పేరుతో వివక్షకు గురి కావడం అత్యంత బాధాకరమని, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధిత పసిపాప బీసీ చాకలి దంపతులకు న్యాయం జరిగే వరకు డి.బి.ఎస్.ఏ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై ఆధిపత్య కులాలు చేస్తున్న హింసను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇకముందు కూడా కులం పేరుతో దాడులు జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని, న్యాయం కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ మరియు భీం డ్రమ్ నాయకులు వెంకట్, మహేష్, ప్రణయ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ముందు ఉద్రిక్తత సర్పంచ్ అభ్యర్థిపై దాడి -ఇద్దరిపై కేసులు నమోదు



మెదక్ బ్యూరో : నగర నిజం : మనోహరాబాద్, ఫిబ్రవరి 23:లింగ రెడ్డి పేట గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న శివగోని పెంట గౌడ్‌పై దాడి జరిగినట్లు ఫిర్యాదు నమోదైంది.ఫిర్యాదుదారు శివగోని పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14-12-2025న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన తండ్రి శివగోని పెంట గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా నిలిచారని పేర్కొన్నారు. 13వ తేదీ రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో తన తండ్రి, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద నుంచి వస్తుండగా, గ్రామానికి చెందిన శంకరగౌని సురేష్ గౌడ్, శంకర్గోని శ్రీకాంత్ గౌడ్‌లు అడ్డగించి దుర్భాషలాడినట్లు ఆరోపించారు.వివాదం పెరిగిన సమయంలో సురేష్ గౌడ్ రాయితో పెంట గౌడ్ కన్నుపై దాడి చేసినట్లు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు అడ్డుకుని గాయపడిన పెంట గౌడ్‌ను ఆసుపత్రికి తరలించారు. సంఘటనను వెంకటేష్ ప్రత్యక్షంగా చూశారని తెలిపారు.ఈ ఘటనపై శివగోని పవన్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బియన్ఎస్ సెక్షన్ 118 (క్లాస్-2)తో పాటు ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు చేసిరిమాండ్ కు తరలించడం జరిగిందని దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు మీడియాకు వెల్లడించారు.గ్రామంలో శాంతి భద్రతల కోసం అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సమాచారం.

# కుమ్మెర జాతరలో జరిగిన ఘటనపై ఫస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు డి శివ వర్మ



కొల్లాపూర్ ఫిబ్రవరి 23 ( నగరనిజ ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన సంఘటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు భరోసా ఇవ్వాలని మౌనం వహించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే నోరు తెరవాలని సంఘటన పట్ల పోలీసుల నిర్లక్ష్యం విడాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శివ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ చివరస్త దగ్గర చిన్నారి మృతికి కొవ్వొత్తుల తో నివాళులు అర్పించి అనంతరం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివ వర్మ మాట్లాడుతూ పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు.. దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని కొట్టారని ఆయన అన్నారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్కడానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని ఇంత జరిగినా ఈ సంఘటన పట్ల ఈ జిల్లా వాసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డురంగా ఉందని చాలా సిగ్గుగా ఉందని ఆయన అన్నారు. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన జరిగిన 5 రోజులు అవుతున్న బాధితులను ఇంకా అరెస్టు చేయకపోవడం పోలీసుల యొక్క నిర్లక్ష్యం కనిపిస్తుందని దీనికి అధికార పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వంత పాడుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని ప్రజాపాలన కాదని ఆయన విమర్శించారు బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. జరిగిన సంఘటన పట్ల స్పందించాల్సిన అధికారులు జిల్లా ఎస్పీ కలెక్టర్ బాధితులకు బాసటగా ఉండాల్సిన సమయంలో కనీసం స్పందించకపోవడం వారి యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ఎనిమిది మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆయన అన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్యసమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించినట్లుగా లేదన్నారు. తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఒకవైపు గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షత అంటరానితనం విచ్చలవిడిగా పెరిగిపోతున్న పట్టించుకోవాల్సిన అధికారులు ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా జరిగిన సంఘటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని బాధితులకు భరోసా కల్పించాలని సంఘటన పట్ల మౌనం వహించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే నోరు తెరవాలని నిధులను వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అప్పటికి దిగి రాకపోతే డిజిపి ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎం. డి సలీం ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఏ రామకృష్ణ మండల కార్యదర్శి వి కార్తీక్ కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షుడు కే సంజు డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కే సాయి కుమార్ సాయి రాజు వంశీ చందు వినయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

24 మంగళవారం,ఫిబ్రవరి,2026

# కుమ్మెర ఘటన మీద సిఎం రేవంత్ రెడ్డి స్పందించాలి

**కుమ్మెరలోని పసిపాప మరణం రేవంత్ ప్రభుత్వానికి మరణశాసనం రాస్తుంది: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ.**





నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 23 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు చాకలి సామాజిక వర్గానికి చెందిన కుటుంబం మీద దాడి చేసి పసిపాప ప్రాణాలు తీసిన ఘోరమైన సంఘటన మీద సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చట్టబద్ధమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా .గోవిందు నరేష్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో న్యాయం కోసం దీక్ష చేపట్టిన చాకలి గణేష్ కుటుంబానికి మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దీక్షను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా. గోవిందు నరేష్ మాదిగ, ఎం.ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో జరిగిన పసికందు మరణం తెలంగాణ రాష్ట్రాన్ని దుఃఖంలో ముంచెత్తిందని అన్నారు. మనిషిలో రాక్షసత్వ లక్షణాలు కలిగిన వారు మాత్రమే ఇలాంటి ఘోరమైన ఘటనలకు పాల్పడతారని అన్నారు.ఇలాంటి రాక్షస స్వభావంతో చాకలి సామాజిక వర్గానికి చెందిన గణేష్ కుటుంబం మీద దాడి చేసి వారి రెండు నెలల పాప ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన ఎనిమిది మంది రెడ్ల మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మానవ విలువలు ఉన్న ఎవరు సహించరని అన్నారు, మరి ముఖ్యమంత్రి ఎందుకు మౌనంగా ఉంటున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మనసు ఉంటే తక్షణమే మౌనం విడనాటి ఈ సంఘటన మీద స్పందించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్పందించడం ఇష్టం లేకపోతే తాను కేవలం రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే ముఖ్యమంత్రిని అని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాలకు ముఖ్య మంత్రిని కాదని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ నుండి మొదలుకొని కుమ్మెర సంఘటన వరకు ఎన్నో ఘటనలు జరిగినప్పటికీ ముఖ్యమంత్రి మౌనం వహించడం వల్లనే దళితుల మీద బలహీన వర్గాల మీద దాడులకు అగ్రకుల దురహంకారులు తెగ పడుతున్నారని అన్నారు. అందువల్ల మౌనం విడనాడి నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చట్టబద్ధమైన తగిన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గణేష్ సతీమణి మౌనిక మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళ కనుక ఆమెను కులం పేరుతో దూషించి భయంకరంగా దాడి చేసిన శ్రీనివాస్ రెడ్డిపై మరియు ఇతర రెడ్డిల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుమ్మెర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పసిపాప మరణం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మరణ శాసనం రాస్తుందని అన్నారు. పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా చట్టబద్ధంగా వ్యవహరించి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితుల మీద కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో గణేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు నిందితులను కఠినంగా శిక్షించేంత వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ వైపు ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లాఎమ్మార్పీఎస్ ఎం.ఎస్ పి నాయకత్వం పాల్గొన్నది.

# మెదక్ ఎంపీనీ మర్యాదపూర్వకంగా కలిసిన తూప్రాన్ బీజేపీ కౌన్సిలర్లు



మెదక్ బ్యూరో : తూప్రాన్, : తూప్రాన్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున విజయం సాధించిన ముగ్గురు కౌన్సిలర్లు సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం.రఘునందన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.భారతీయ జనతా పార్టీకి చెందిన 2వ వార్డు కౌన్సిలర్ చందా అశోక్, 7వ వార్డు కౌన్సిలర్ మన్నె నర్సింలు, 10వ వార్డు కౌన్సిలర్ బొల్లం సత్యనారాయణలు తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్న జానకిరామ్ గారితో కలిసి ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు ఎంపీ రఘునందన్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు.మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎంపీ ఆకాంక్షించారు.

# సిద్దిపేటలో డాక్టర్ బాపురెడ్డి సస్పెన్షన్

**విధి నిర్వహణలో అలసత్వం ఆరోపణలు -- కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు**



మెదక్ బ్యూరో, 23, ఫిబ్రవరి (నగర నిజం) :సిద్ధిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ ఎన్. బాపురెడ్డి ను సస్పెండ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ బాపురెడ్డి గత కొంతకాలంగా విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కార్యక్రమ అధికారులు పలు మార్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడం, బయటి రోగుల నమోదు పుస్తకాలను సక్రమంగా నిర్వహించకపోవడం, సమయపాలన పాటించకపోవడం వంటి అంశాలు బయటపడ్డాయి.అధికారుల హెచ్చరికల తర్వాత కూడా పనితీరులో మార్పు కనిపించకపోవడంతో కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో లోపాలు ఉన్నట్లు విచారణ నివేదికల్లో వెల్లడైనట్లు చెప్పారు.విచారణ అధికారులుగా వ్యవహరించిన డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ నిర్మల రెడ్డి సమర్పించిన నివేదికల ఆధారంగా పలు కారణాలను పరిశీలించి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం



చౌటుప్పల్ ఫిబ్రవరి 23 (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపాలిటీ 13 వ వార్డుకు చెందిన మెజారిటి నూతన కౌన్సిలర్ లు 13 వ కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్, 12 వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, 19 వ వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్ లను సోమవారం రాంనగర్ యూత్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొడుల యాదగిరి అధ్యక్షతన ఘనంగా సన్మానించడం జరిగిందిగి. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీ లనుండి గెలుపొందిన కౌన్సిలర్ లు మెజారిటి స్థానం లో రాంనగర్ కాలనీ 13 వ వార్డు కు చెందిన వారే కావడం గర్వకారణం అన్నారు.అభివృద్ధి లో వెనుక బాటుకు గురైన 13 వ వార్డును కౌన్సిలర్ ల సహకారం తో అభివృద్ధి చేయాలని కోరారు. మునుముందు మరిన్ని పదవులు చేపట్టాలని ఆశించారు. ఈ కార్యక్రమం లో కాలని పెద్దలు మాజీ ఉప సర్పంచ్ పాక పద్మ, మాజీ వార్డు మెంబర్ జటంగి కృష్ణ, బొమ్మిరెడ్డి సంజీవ రెడ్డి, యూత్ గౌరవ అధ్యక్షులు చింతల బాబు,బోదుల లింగస్వామి,శ్యామల లింగస్వామీ,ఎర్రసాని శేఖర్,ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,మాజీ ఉత్సవకమిటీ అధ్యక్షులు కనకమోని శ్రీనివాస్, జటంగి రవి, సభ్యులు జటంగి రాజు, కోనేటి కృష్ణ, కాలనీ వాసులు వర్కల కుమార్, తొర్పునూరి బాబు, మార్గం నర్సింహా,కళ్లెం నాగరాజు, సంగిశెట్టి రమేష్,గుండ్ల నాగరాజు,యూత్ సభ్యులు బోదుల నరేష్,కడెం వెంకటేష్, ఊధరి స్వామీ నాదం, బయ్యా సంపత్, చింతల హేమంత్, కత్తుల రవి, మహిళలు తొర్పునూరి బాలమ్మా, బయ్యా కవిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ భవన నిర్మాణ పనులు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు.**





వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 23 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో జిల్లాలో పెండింగ్ లో ఉన్న వివిధ నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన మండలాల్లో తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. యెదుల, శ్రీరంగాపూర్, రేవల్లి మండలాల్లో జరుగుతున్న తహశీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ నిధులతో మంజూరు అయిన పనుల్లో ఇంకా గ్రౌండింగ్ కానివి వెంటనే ప్రారంభించి మార్చి 10వ తేదీలోపు పూర్తి చేయాలని సూచించారు అదేవిధంగా, జిల్లాకేంద్రంలో నిర్మించాలని తలపెట్టిన నూతన ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనులను మార్చి 15వ తేదీ కల్లా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇక ?జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని, ఇందుకోసం ఈ జీ ఎస్ కింద అవసరమైన చోట వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్లు మరియు టాయిలెట్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ వెంటనే నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ?మార్చి నెలాఖరు కల్లా ఈ పనులన్నీ సంపూర్ణంగా ముగియాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ విజయ్ కుమార్, డిఆర్డిఓ ఉమాదేవి, డీఈవో అబ్దుల్ ఘని, ఎల్డిఎం శివ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి




**జగిత్యాల్ ఫిబ్రవరి 23 (నగర నిజం) జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు స్వీకరించినట్లు, కలెక్టర్ బి . సత్యప్రసాద్ తెలిపారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఆర్జీ పై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వేగంగా స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత , ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.**


# బిఆర్ఎస్ నాయకులపై ఎన్ని కేసులు భయపడే ప్రసక్తే లేదని

**కౌంటింగ్ సెంటర్లోకి వెళ్లిన ఎమ్మెల్యే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 23::బిఆర్ఎస్ నాయకుల పై ఎన్ని కేసులు భయపడే ప్రసక్తే లేదని... మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నకౌంటింగ్ సెంటర్లోకి వెళ్లిన మీరు ఎమ్మెల్యే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలను, దోపిడీలను అడ్డుకుని నిలదీస్తామని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోహిత్ రెడ్డి నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు కాక ముందే బెదిరింపులకు పాల్పడ్డారని.., రిజర్వేషన్లు వచ్చాక అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కౌంటింగ్ రోజున లోపలికి వేళ్లడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఫలితాలను తారుమారు చేసేందుకు వెళ్లారని.., వారికో న్యాయం, మాకో న్యాయమా...!! అంటూ.. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజా స్వామ్యాన్నిఖుని చేసారని అన్నారు. వెంటనే కాంగ్రెస్ చెప్పిన 6 గ్యారెంటీ లను అమలు చేయాలని, తాండూర్ లో ప్రతీ వార్డ్ కి 200ఇండ్లు చొప్పున, 36 వార్డులకు 7,200 ఇండ్లు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.రూ. 1000లు కోట్లతో మున్సిపల్ అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు నర్సిములు, రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, నర్సిరెడ్డి, సిద్రాల శ్రీనివాస్, పరిమళ, శోభారాణి, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# యు బి ఐ బ్యాంకు ద్వారా పిఎంవైజెజెబి బీమా క్లైయిమ్ చెక్ అందజేత



రాయికల్ ఫిబ్రవరి 23 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని యు బి ఐ బ్యాంక్ రాయికల్ బ్రాంచ్ లో కొత్తపేటకు చెందిన రాజేందర్ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద రాజేందర్ యూపీఐ బ్యాంకులో సంవత్సరానికి 436 రూ. ప్రీమియంతో ఈ పథకంలో సభ్యత్వం పొందారు. రాజేందర్ ఇటీవల మరణించగా, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్ చొరవతో యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ క్లైమ్ ప్రాసెస్ చేయగా సోమవారం నామిని గా ఉన్న తన భార్య లహరికి రూ.2 లక్షల భీమా చెక్కును అందజేశారు. బ్యాంకు మేనేజర్ నరేష్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో సోమవారం రాత్రి వడగండ్ల వాన



**రాయికల్ ఫిబ్రవరి 23 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి వడగండ్ల వర్షం కురిసింది. దీంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాయికల్ నుంచి ఓడిలింగాపూర్ వెళ్లే రోడ్డులో ఈదురు గాలులకు రోడ్డు మధ్యలో చెట్లు విరిగిపడ్డాయి. దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.**

# అగ్రకుల పెత్తందారుల దురాగతాలను, అడ్డుకోవాలని డిమాండ్

**తాండూర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన**



నగరనిజం ప్రతినిధి ఫిబ్రవరి 23 ::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని విజయ విద్యాలయ హై స్కూల్ ముందర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం వారి ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో రెండు నెలల పసికందును హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల దురాగతాలను దురంకారాన్ని నిరసిస్తూ వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని తాండూర్ రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ యొక్క దురాగతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదుపు చేయాలని, అలాగే వారిని వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిఎడల యావత్ తెలంగాణ రాష్ట్రం రజకులు ఏకమై రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు రేకెత్తించడం జరుగుతుందనితాండూరు రజక సంఘం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాండూరు రజక సంఘం అధ్యక్షులు సిహెచ్ రమేష్, కార్యదర్శి సి రవికుమార్, కోశాధికారి జె శేఖర్, డైరెక్టర్ సిహెచ్ నర్సింలు, రజక జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ సిహెచ్ కృష్ణ, పెద్దలు పాండురంగం, సభ్యులు రాజు, అనిల్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# హోల్ సేల్ రేట్‌లో చికెన్ హలీం



**ఎల్బీనగర్/ నగర నిజం: ఎల్బీనగర్ లోని ఇబ్రహీంపట్నం బస్ స్టాప్ వద్ద మానుఫాక్చర్ ఉంది అందులో స్పెషల్ ప్యూర్ నెయ్యితో హోల్ సేల్ చిక్కెన్ హలీం లభిస్తుంది. కేజీ ధర కేవలం 250 రూపాయలు మాత్రమే . టైం వచ్చేసి మధ్యాహ్నం 3 గంటల లోపు లభిస్తుంది. ఎవ్వరికైనా కావాలని అనుకుంటే 9392495445 నెంబర్‌కు సంప్రదించండి.**

# ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండిఏ లేఅవుట్ లోని ఎర్నివో హాలీంలో స్వచ్ఛమైన నెయ్యితో మటన్ హాలీం లభ్యం



ఉప్పల్/నగర నిజం : ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండిఏ లేఅవుట్ లో రోడ్ నెంబర్ 50 విలేజ్ కిచెన్ వెనకాల ఎర్నివో కట్స్ ప్రొప్రైటర్ లోకేష్ కల్వకుంట్ల నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎర్నివో హాలీం లో రుచికరమైన స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేయబడిన మటన్ హాలీం లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద ఎంతో హైజానిక్ తో ప్యూర్ నెయ్యితో తయారు చేయబడిన మటన్ హాలీం అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. మా వద్దనే నాచురల్ గా ఫార్మ్ చేసిన పొటేలు, మేకలతో తయారుచేసిన హాలీం ఇక్కడ విక్రయిస్తున్నట్లు అన్నారు. మటన్ హాలీంతో పాటు చికెన్ 65, కాజు మిశ్రమాలతో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా చక్కని లైటింగ్ తో ప్రశాంతవంతమైన స్థలంలో కూర్చుని హాలీం ఆస్వాదించే ప్లేస్ ఎక్కడ లేదని అన్నారు. కుటుంబ సపరిపారంగా వచ్చి ఇక్కడ హాలీం తినవచ్చని సూచించారు. ఇలాంటి రుచి ఈ పరిసర ప్రాంతంలో ఎక్కడ లేదని అన్నారు. ఈ విధమైన మటన్ హాలీమ్ తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుందని తెలిపారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేయండి. మా మటన్ హాలీం రుచిని ఆస్వాదించండి మరిన్ని వివరాల కొరకు 9550646664 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

## ఆన్‌లైన్ అనుమతుల చాటున అక్రమ ఇసుక దందా

# అక్రమ ఇసుక మాఫియాకు అడ్డుకట్ట ఎప్పుడు..?






వనపర్తి జిల్లా, 23 , ఫిబ్రవరి (నగర నిజం) : (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు )వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాంపురం గ్రామ శివారి వాగులో అక్రమ ఇసుక రవాణా నిరంతరంగా కొనసాగుతోంది. సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ట్రాక్టర్ల ద్వారా వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇద్దరమ్మ ఇండ్ల నిర్మాణాల పేరుతో అనుమతులు ఉన్నట్టు చూపిస్తూ భారీగా ఇసుక తరలింపు జరుగుతుండటంతో ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని అంటున్నారు.ఈ అక్రమ రవాణాపై అధికారులకు పలు మార్లు సమాచారం అందించినా చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారుల తీరుతో అక్రమ ఇసుక మాఫియాకు అండ లభిస్తున్నదనే అనుమానాలు బలపడుతున్నాయి. రాత్రివేళ ట్రాక్టర్ల సంచారం కారణంగా గ్రామ రహదారులు దెబ్బ తింటున్నాయి. ధూళి కాలుష్యంతో పాటు శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు నిద్రలేమితో ఇబ్బందులు పడుతున్నారు.వాగుల్లో ఇసుక అక్రమంగా తవ్వడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడి రానున్న వర్షాకాలంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం భారీగా నష్టపోతుండటంతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా దెబ్బతింటోందని స్థానికులు అంటున్నారు.పాంపురం గ్రామంలో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై వనపర్తి జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ అక్రమాల వెనుక ఉన్న పెద్ద నాయకులు, అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు. అక్రమ ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాలకు సిద్ధమని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# గట్టుప్పలలో క్రషర్ మిషన్‌లకు అనుమతి ఇవ్వొద్దు...



గట్టుప్పల.ఫిబ్రవరి23.నగరనిజం:గట్టుపల గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 216. లో క్రషర్ మిషన్ ఏర్పాటుకు అనుమతులను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశమని గట్టుప్పల మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం తెలిపారు.మండలం లో పత్తి పంటలు, పచ్చని వరి సెద్యం లో ముందు వరుసలో ఉందని మండలంలో దాదాపు 1000 కుటుంబాలు చేనేత పై జీవిస్తున్నాయని కాలుష్యం కారక పరిశ్రమల వళ్ళ ప్రజలు పశు పక్ష్యాదులు వాయు కాలుష్యం తో ఇబ్బందులు పడుతాయని అన్నారు.ఉప్పలగట్టుపైన గుడి విరభద్రుడు వున్నారని అట్టి ప్రాంతానికి అనుకోని వున్న నర్రి గుట్ట ను కూడా అభివృద్ధి చేయాలని కోరారు.కలిసిన వారిలో మంగ వెంకటేష్, మలిగే శ్రీశేలం,బండారు రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కేపురం రజక సంఘం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

### పసిపాప మృతికి కారణమైన వారికి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్





ఆర్కేపురం, 23, ఫిబ్రవరి (నగర నిజం) :నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గట్టు జాతరలో జరిగిన విషాద సంఘటనను ఖండిస్తూ ఆర్కే పురం రజక సంఘం ఆధ్వర్యంలో తీవ్ర నిరసన కార్యక్రమం నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దహనం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రజక సంఘం నేతలు మాట్లాడుతూ కుమ్మెర గట్టు జాతరలో మల్లన్న దేవుని దర్శనానికి వెళ్తున్న రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబాన్ని కొందరు అగ్రకులాలు అడ్డుకున్నారని తెలిపారు. చిన్నారిని కూడా చూడకుండా జరిగిన దాడిలో పసిపాప ప్రాణాలు కోల్పోయిన ఘటన అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలతో డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.పసిపాప మృతికి కారణమైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని రజక సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్కే పురం రజక సంఘానికి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.